నకిలీ ఐడీ కార్డులతో ఆర్మీ సెంటర్‌లోకి..

నలుగురు గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

బొల్లారం, జూన్ 20: తిరుమలగిరి మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్(ఎంసీఈఎంఈ) సెంటర్‌లోకి అక్రమంగా నలుగురు ప్రవేశించిన సంఘటన శుక్రవారం తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. తిరుమలగిరిలోని ఎంసీఈఎంఈలో అక్రమంగా ఇద్దరు మహిళలు బుర్ఖా ధరించి.. ఇద్దరు పురుషులు అక్రమంగా ప్రవేశించి వీడియోలు తీస్తున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న జవాన్లు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని వారిని అడ్డుకున్నారు. కాగా, నిందితులు 'మేము ఆర్మీ జవాన్లమే' అంటూ ఐడీ కార్డులు చూపించారు. దీంతో స్థానిక జవాన్లు వారు ఐడీ కార్డులను పరిశీలించి ఆర్మీ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వారి ఐడీ కార్డులను పరిశీలించిన అధికారులు అవి నకిలీ ఐడీ కార్డులు అని గుర్తించి వెంటనే తిరుమలగిరి పోలీసులకు సమాచారం అందించారు. ఆర్మీ సెంటర్‌లోకి నకిలీ ఐడీ కార్డులతో ప్రవేశించిన వారు ఎక్కడి నుంచి వచ్చారని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
सेन्ट्रल बैंक ऑफ इंडिया
Central Bank of India
1911 से आपके लिए "सेंट्रल" "CENTRAL" TO YOU SINCE 1911

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(SARFAESI చట్టం 2002 క్రింద)
ప్రాంతీయ కార్యాలయం: బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500 095, నెం. 6304903704.

అనుబంధం-IV-A
(రూల్ 8(6) కు నిబంధన చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క అధీకృత అధికారిచే **భౌతిక/లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ తెలిపిన **స్థిరాస్తులు** దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయిలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** 17.07.2025 తేదీన విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారుల పేరు మరియు శాఖ యొక్క కాంటాక్ట్ వివరాలు	స్థిరాస్తుల వివరణ/స్వాధీనత రకం	అధీకృత అధికారి పేరు మరియు కాంటాక్ట్ నెం.	డిమాండ్ నోటీస్ తేదీ & బకాయి మొత్తం	రిజర్వు ధర / 10% EMD / బిడ్ పెంపుదల మొత్తం
శ్రీ ప్రశాంత్ రెడ్డి గుర్రం (దరఖాస్తుదారు రుణగ్రహీత) మరియు శ్రీమతి జి.కళావతి (సహ-దరఖాస్తుదారు) (శాఖ: గోల్కొండ ఫోర్ట్, శ్రీ అమ్రేష్ కుమార్, బ్రాంచి హెడ్, కాంటాక్ట్ నెం.6304903724.	మచ్చబొల్లారం గ్రామం, అల్వాల్ మండలం మరియు జిహెచ్ఎంసి సర్కిల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500010 వద్ద గల "ఆర్ఎల్ఆర్" అవెన్యూ, సర్వే నెం.139, ప్లాట్ నెం.25 పార్ట్, ఇం.నెం.4-39/2/25 పార్ట్, 1వ అంతస్తు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.25, దక్షిణం: ప్లాట్ నెం.25 పార్ట్, తూర్పు: ప్లాట్ నెం.22, పడమర: 30"-00 వెడల్పు రోడ్. (బ్యాంకుతో భౌతిక స్వాధీనం)	SM షఫియుల్లా 6304903723	01.12.2023 రూ. 50,72,664.00 మరియు వడ్డీ + ఇతర చార్జీలు	రూ.59,26,500.00 / రూ.5,92,650.00 / రూ.50,000.00

ఇ-వేలం తేదీ: 17.07.2025 సమయం: మ.12.00 గం.నుండి సా.04.00 గం.వరకు 10 నిమిషాల సమయం ఆటో పొడగింపుతో

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ https://baanknet.com (PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ద్వారా నిర్వహించబడును. బిడ్డరు తన మొబైల్ నెంబర్ మరియు ఇమెయిల్ ఐడిని ఉపయోగించి **ఇ-వేలం ప్లాట్‌ఫాం** https://baanknet.com/పై రిజిస్టర్ కావలెను. **e-KYC**లో భాగంగా సదరు డాక్యుమెంట్లు సిస్టమ్ ద్వారా వెరిఫై చేయబడును. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు వేలం సమయానికి ముందు/సమయంలో ముందుగా అతని **గ్లోబల్ EMD వాలెట్**లో ఆన్‌లైన్ విధానం (**అనగా NEFT/ట్రాన్స్‌ఫర్/UPI/నెట్ బ్యాంకింగ్**) ఉపయోగించి బయానా మొత్తాన్ని బదిలీ చేయవలెను. అతని వాలెట్‌లో తగిన **EMD** ఉన్న తర్వాత మాత్రమే కాగోరు బిడ్డరు ఇ-వేలం తేదీన బిడ్ వేయగలరు. బిడ్డింగ్ సమయంలో బిడ్డరు గ్లోబల్ వాలెట్ తగినంత బ్యాలన్స్ (>=EMD మొత్తం)కలిగి ఉండవలెను. నియమ నిబంధనల కొరకు **www.centralbankofindia.co.in** సెక్యూర్డ్ క్రెడిటార్ లేదా వేలం ప్లాట్‌ఫాం https://baanknet.com (PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్)లో ఏర్పాటుచేయబడిన లింక్‌ను చూడండి. ఇమెయిల్: **support.baanknet@psballiance.com.** అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద ఏర్పాటుచేయబడిన రూల్స్/నిబంధనలకు లోబడి ఉంటుంది. అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు తమ బిడ్ దాఖలుకు ముందు వేలం వేయబడు ఆస్తులకు సంబంధించి తాకట్టు రుణభారాలు, టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేసే **క్లెయింలు/హక్కులు/బకాయిలకు** సంబంధించి తమ స్వంత వ్యక్తిగత విచారణలు జరుపుకోవలెను. సదరు ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని కల్పించదు మరియు కల్పిస్తుందని భావించరాదు. సదరు ఆస్తి బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టురుణభారాలతో విక్రయించబడును. ఏవేని మూడవ పార్టీ క్లెయింలు/హక్కు/బకాయిలు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవిధంగానూ బాధ్యత వహించరు.

SARFAESI చట్టం, 2002లోని రూల్ 8(6) & 6(2)క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన
మిగిలిన బకాయిలు రుణగ్రహీత మరియు హామీదారు నుండి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకోబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయి మొత్తాలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ స్థిరాస్తుల అమ్మకం కొరకు బిడ్‌లో పాల్గొనుటకు వారిని కూడా ఆహ్వానించడమైనది.

తేది : 10-06-2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : హైదరాబాద్ — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

గంజాయి అక్రమ రవాణా.. నిందితుల అరెస్టు

- ఒడిశా, మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా
- పట్టుబడిన పాత నేరస్తుల ముఠా
- ఇద్దరిపై పెండింగ్‌లో నాన్‌బెయిల్ వారెంట్స్
- 166 కిలోల గంజాయి స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూన్ 20(నమస్తే తెలంగాణ): జైల్లో దోస్తీ చేసి ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా గంజాయి సరఫరా చేస్తున్న ఘరాన ముఠాను రాచకొండ ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఇద్దరు ప్రధాన సూత్రధారులు అయినప్పటికీ ఆయా పోలీస్‌స్టేషన్లలో వీరిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. పాత కేసుల్లో కోర్టుకు హాజరుకాకుండా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ తాజాగా రాచకొండ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ముఠా నుంచి రూ.65 లక్షల విలువైన 166కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఎల్బీనగర్ సీపీ కార్యాలయంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర, అహ్మదాబాద్‌కు చెందిన వికాస్ బాబన్ సాల్వే 2022లో అలేర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 900 కిలోల గంజాయితో పట్టుబడగా నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. అదే జైల్లో ఒడిశాకు చెందిన మైక్ అలియాస్ రాహుల్‌తో పరిచయమైందని ఈ క్రమంలో జైలు నుంచి విడుదలైన వికాస్ పాత నేర స్థుడైన రంగనాథ్ యూరజన్ సాదేవ్, రైల్వే ఉద్యోగి నాందేడ్ సబ్ డివిజన్‌లో నాలుగో గ్రేడ్ ఉద్యోగి సాగర్ గజానన ఖందేబారద్ అలియాస్ సాగర్, డ్రైవర్ అమోల్ నారాయణ బోరేలను ఒడిశాకు చెందిన రాహుల్‌కు పరిచయం చేయించగా వీరు ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి నుంచి 166కిలోల గంజాయితో ఏపీ మీదుగా ఖమ్మం, సూర్యపేట్, ఓఆర్ఆర్, సంగారెడ్డి, జహీరాబాద్ మీదుగా మహారాష్ట్రకు వెళ్తుండగా ఓఆర్ఆర్ సమీపంలో ఎల్బీనగర్ ఎస్ఓటీ అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్ నేతృత్వంలో ఎస్ఓటీ పోలీసులు స్థానిక హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ బృందంతో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా గంజాయితో వెళ్తున్న వాహనం పట్టుబడింది. కాగా ఇందులో అలేర్ పోలీస్‌స్టేషన్‌లో వికాస్‌పై, భద్రాచలం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రంగనాథ్‌పై నాన్‌బెయిల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి గంజాయితో పాటు కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సీపీ కోరారు.

గవర్నర్‌ను కలువాలంటూ మహిళ హల్‌చల్

పంజాగుట్ట పీఎస్‌కు తరలించిన పోలీసులు

రాజ్ భవన్ ఎదుట బైఠాయించిన నాగమణి

ఖైరతాబాద్, జూన్ 20: రాజ్ భవన్ ముందు ఓ మహిళ హల్‌చల్ చేసింది. కార్యాలయం ముందు బైఠాయించి తాను గవర్నర్‌ను కలువాలంటూ పట్టుబట్టిన ఘటన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం సాయంత్రం రాజ్‌భవన్ వద్దకు ఓ గుర్తుతెలియని మహిళ చేరుకొని లోనికి వెళ్లేందుకు ప్రయత్నించింది. సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో వారిని వారిస్తూ గవర్నర్‌ను కల్పించాలంటూ ప్రాధేయపడింది. వారు ఒప్పుకోకపోవడంతో అక్కడే బైఠాయించి కన్నీటి పర్యంతమైంది. పోలీసులు ఆమెను వివరాలు అడిగినా సరైన సమాధానం చెప్పకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ పోలీసులు ఆమెను విచారించగా, తనకు ముంబైలో ఇల్లు ఉందని, గతేడాది తన ఇంట్లో సుమారు రూ.40లక్షల వరకు దొంగతనం జరిగిందని, అక్కడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో బొల్లారానికి వచ్చి ఇక్కడ ఇంట్లో నివాసం ఉంటున్నానని, ఇక్కడి పోలీసులకు ఫిర్యాదు చేస్తే స్వీకరించడం లేదన్నారు. గవర్నర్ కైనా చెప్పుకుందామని రాజ్ భవన్‌కు వచ్చానని, తనను ఎలాగైనా కల్పించాలని ఆమె ప్రాధేయపడింది. విచారణలో బొల్లారంలోని రిసాలబజార్‌లో నివాసం ఉండే నాగమణిగా పోలీసులు గుర్తించారు. పూర్తి వివరాలు చెప్పేందుకు నిరాకరిస్తుండటంతో పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులకు పరీక్షగా మారింది. తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ జావెద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్

రైళ్లలో చైన్‌స్నాచింగ్.. ఇద్దరి నిందితుల అరెస్టు

రూ.2.98లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

మారేడ్‌పల్లి, జూన్ 20: రైళ్లలో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రూ.2,98,000 విలువజేసే 29.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను రైల్వే డీఎస్పీ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాకు చెందిన అభయ్ రాజ్‌సింగ్(28), అదే ప్రాంతానికి చెందిన మిథిలేష్ గిరి(20) వీరిద్దరూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు స్నేహితులు కావడంతో నిత్యం మద్యం సేవించడం, జూదం, ధూమపానం చెడు అలవాట్లకు బానిసయ్యారు. వీరు సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు రైళ్లలో(4 కేసుల్లో) చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. శుక్రవారం నిందితులు రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదస్థితిలో తిరుగుతుండగా.. రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా..చేసిన నేరాలను అంగీకరించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రైల్వే పోలీసు సిబ్బందిని రైల్వే డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

నగరంలో డ్రగ్స్ దందా.. ముగ్గురి అరెస్టు

సిటీబ్యూరో, జూన్ 20(నమస్తే తెలంగాణ):బెంగళూరు కేంద్రంగా నగరంలో డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరితోపాటు డ్రగ్స్ సరఫరా చేస్తున్న మరొకరిని ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావు కథనం ప్రకారం... బెంగళూరుకు చెందిన నీరజ్‌కుమార్ స్థానికంగా తక్కువ ధరలో డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలోని వ్యాపారులకు అధిక ధరతో విక్రయిస్తాడు. శుక్రవారం బెంగళూరు నుంచి నగరానికి వచ్చిన నీరజ్‌కుమార్ డ్రగ్స్ విక్రయదారులైన వినోద్‌కుమార్, బాలాజీ అనే వ్యక్తులకు డ్రగ్స్ అందజేస్తుండగా.. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్-బి ఎస్సై సంధ్య తన సిబ్బందితో కలిసి నేరేడుమెట్ మెయిన్ రోడ్డుపై ముగ్గురు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.75లక్షల విలువజేసే 22.08గ్రాముల ఎండీఎంఎ, 6.06గ్రాముల ఓజి కుష్‌తో పాటు మూడు సెల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.

పత్రిక ప్రకటన

M/s. సర్వోత్తమ్ ఇస్పాత్ లిమిటెడ్, ప్లాట్ నెంబరు. 8, 9, 10 మరియు 17, ఇండస్ట్రియల్ ఎస్టేట్, మేడ్చల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం అను కంపెనీ వారి MS బిలెట్స్ ఉత్పత్తి సామర్థ్యం పెంచుటకై పర్యావరణ అనుమతులను తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిశీలన ప్రాధికారణ సంస్థ (పర్యావరణ అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) ఆర్డర్ నెంబర్ SIA/TG/IND1/427379/2023 తేదీ: 24.06.2023 (ఐడెంటిఫికేషన్ నెంబర్. EC23B008TG134284) ద్వారా జారీచేయబడింది. ఈ ఆర్డర్ కాపీని పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి వెబ్‌సైట్ www.parivesh.nic.in ద్వారాగాని, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ సంస్థ కార్యాలయంలో గాని ఇట్లు అందుబాటులో ఉంది.

మేనేజ్మెంట్

టోలిచౌకి పారామౌంట్ కాలనీలో కార్డెన్ సెర్చ్

మెహిదీపట్నం, జూన్ 20: టోలిచౌకి పారామౌంట్ కాలనీలో శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు పోలీసులు పెద్దఎత్తున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గత కొన్ని రోజులుగా విదేశీయుల(నైజీరియన్లు, సోమాలియన్లు) కారణంగా పారామౌంట్ కాలనీలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయంటూ ఫిర్యాదులు వచ్చాయి. దీంతో నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలతో దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీసీపీ చంద్రమోహన్, అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధిఖీ, ఏసీపీలు సుదర్శన్, సయ్యద్ ఫయాజ్, విజయ్ శ్రీనివాస్, మమ్మద్ మునావర్‌తోపాటు 15 మంది ఇన్‌స్పెక్టర్లు, 22 మంది ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 ఇండ్లను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 28 మంది విదేశీయుల వద్ద సరైన పత్రాలు లేవని, 16 మందివి వీసా కాలం పూర్తి అయ్యిందని గుర్తించినట్లు డీసీపీ తెలిపారు. అదేవిధంగా పత్రాలు సరిగాలేని 25 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న కేంద్రాన్ని గుర్తించి సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విదేశీయులకు సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికారులకు పంపడం జరుగుతుందని, దీనికి సంబంధించి వారే నిర్ణయం తీసుకుంటారని డీసీపీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా పోలీసింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

విదేశీయుడి పత్రాలను తనిఖీ చేస్తున్న డీసీపీ చంద్రమోహన్

నక్షత్ర తాబేళ్ల విక్రేతపై కేసు

శేరిలింగంపల్లి, జూన్ 20: నక్షత్ర తాబేళ్లు విక్రయించేందుకు యత్నించిన ఒకరిని అరెస్టు చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. మణికొండ సాయిరాం నగర్ ప్రాంతంలోని న్యూ బ్లే స్టార్క్ అక్వేరం షాపు నిర్వహించే చెరుకుల బాల స్వామి(40) నక్షత్ర తాబేళ్లు అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఓటీ, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో నిందితుడి నుంచి నాలుగు నక్షత్ర తాబేళ్లు, రెండు రెడ్ ఇయర్డ్ స్లైడర్ తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి అతడి స్నేహితుడు సురేశ్‌కుమార్ చెన్నై నుంచి తాబేళ్లను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు బాలస్వామికి నోటీసు జారీ చేస్తామని, తాబేళ్లను అటవీశాఖ అధికారులకు అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు. మరో నిందితుడు సురేశ్ పరారీలో ఉన్నాడని చెప్పారు. కేసు ఫారెస్ట్ విభాగానికి బదిలీ చేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

రమావత్ మాన్‌సింగ్(ఫైల్)

హయత్‌నగర్, జూన్ 20 : విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం... అబ్దుల్లాపూర్ మెట్ మండలం, మునగనూరు గ్రామానికి చెందిన రమావత్ మాన్‌సింగ్(45), పీసీ - 2020 బ్యాచ్ యాదాద్రి ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మాన్‌సింగ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురువారం సాయంత్రం విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై మునగనూరుకు బయలుదేరాడు. మార్గమధ్యలో పసుమాముల సర్వీస్ రోడ్డుపై బ్రేక్‌డౌన్‌తో నిలిచిపోయిన టిప్పర్ వాహనాన్ని వెనుక నుంచి బైక్ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ మాన్‌సింగ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. మాన్‌సింగ్ మృతి పట్ల గ్రామస్తులు, తోటి ఉద్యోగులు సంతాపం వెలిబుచ్చారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank) # 4-1-441, Troop Bazar, Hyderabad-500 001.
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, https://tgcab.in/

240th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulter sunder Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **30.06.2025**. The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox)along with originals between **01.00 PM** and **01.30 PM** and the auction will begin **at 01.30PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **21.06.2025.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

HIMAYATHNAGAR BRANCH :(1) 787/24101, Mr KotturiAnand Kumar, Gunfoundry, Abids, Hyd. (2) 787/24193, Mr B.Chandrashekar, Tulasi Nagar, Amberpet, Hyd. **DILSUKHNAGAR BRANCH :**(1)787/27474, Mr MulpurJohnwesly, KK MadhaviMenssion, Chaitanyapuri, Hyd **BAGHLINGAMPALLY BRANCH :**(1) 787/30762, Mr MedalaAbhilashGoud, PochammaBasti, Amberpet, Hyd. (2) 787/30764, Mr MedalaAbhilashGoud, PochammaBasti, Amberpet, Hyd. (3) 787/30765, Mr MedalaAbhilashGoud, PochammaBasti, Amberpet, Hyd. (4) 787/30867, Mrs SeelamRajni, H.No.1-8-115, St.No.10, Chikkadpally, Hyd. **VENGAL RAO NAGAR BRANCH :**(1) 787/28034, Mr MakkaSatyanarayana, Jawahar Nagar, Yousufguda, Hyd. (2) 787/28126, Mr D.Chaitanaya, F.No.403, Vishal Towers, Kukatpally, Hyd. (3) 787/28127, , Mr D.Chaitanaya, F.No.403, Vishal Towers, Kukatpally, Hyd. (4) 787/28129, Mr D.Chaitanaya, F.No.403, Vishal Towers, Kukatpally, Hyd. (5) 787/28164, Mrs PetlaLavany, F.No.302, Rd.No.22, Jubilee Hills, Hyd. **ALWAL BRANCH:** 787/18730, Mr K S Vishnu, Saraswathi Nagar Colony, Lothukunta, Sec-bad. **MOULALI BRANCH :**(1) 787/50805, Mr KurakulaNageshwara Rao, P.No.128, Lakshmi Nagar, Moulali, Sec-bad. (2) 787/51142, Mr Dubba Ashwini Kumar, P.No.149, H.No.43-458, RTC Colony, Moulali, Sec-bad. **CHAMPAPET BRANCH:** (1) 787/42185, Mrs Zulekha Begum, Murad Mahal, TalabKatta, Charminar, Hyd. (2) 787/42206, Mrs SamaSunitha, APHB Colony, Saidabad, Hyd. (3) 787/42314, Mr Venkata Reddy Mudireddy, Sri Sai Nagar Colony, Saroornagar, Hyd. (4) 787/42455, Mrs GantaLakshmamma, Sita Ram Nagar Colony,Bairamalguda, LB Nagar, Hyd. (5) 787/42470, Mrs RamavathJansi, Singareni Colony, Saidabad, Hyd. (6) 787/42496, Mr Mohammed Abdul Moiz, Old Eidgha Road, Madannapet, Saidabad, Hyd. **JUBILEE HILLS BRANCH:** (1) 787/32395, Mr DanduVenkateswar Rao, MRNC Colony, Film Nagar, Jubilee Hills, Hyd. (2) 787/32405, Mrs GadikoNagamalleswari, Rd.No.8, Filmnagar, Jubilee Hills, Hyd. (3) 787/32425, Ms MahadasMeghana, OU Colony, Hussain Shavali, Golconda, Hyd. (4) 787/32431, Mrs KadimiKusumaKumari, P.No.6, SV Patel Nagar, Opp: Rama Naidu Studio, Shaikpet, Hyd. (5) 787/32434, Ms MahadasMeghana, OU Colony, Hussain Shavali, Golconda, Hyd. (6) 787/32448, Mr DuggiSreekanth, Indira Nagar, Rd.No.2, Banjara Hills, Hyd. (7) 787/32454, Mr Bugatha Rama Rao, Phase-2, KamalapuriColony, Srinagar Colony, Hyd. (8) 787/32481, Mrs GadikoNagamalleshwari, Rd.No.8, Filmnagar, Jubilee Hills, Hyd. (9) 787/32510, Ms BooradaSaroja Rani, H.No.6-3-596/32, Sri Venkataramana Colony, Khairatabad, Hyd. (10) 787/32522, Mrs Gudivada Radha Devi, P.No.60/A/5, Rd.No.12, Sri Lakshmi Nialayam, Film Nagar, Jubilee Hills, Hyd. (11) 787/32523, Mrs Gudivada Radha Devi, P.No.60/A/5, Rd.No.12, Sri Lakshmi Nialayam, Film Nagar, Jubilee Hills, Hyd. (12) 787/32628, Mrs GundaVijaya Lakshmi, P.No.12, Rd.No.9, Opp: Chiranjeevi Blood Bank, Jubilee Hills, Hyd. (13) 787/32650, Mr SeerapuGurumurthy, Sri Krishna Nagar, Yousufguda, Hyd. **GACHBOWLI BRANCH:**(1) 787/12248, Mrs RampalliJosna, Marthanda Nagar, Serilingampally, Hyd. (2) 787/12280, Mrs N.Rameshwari, P.No.75, Rock View Enclave, GPRA Qtrs, Hyd. (3) 787/12341, Mr MangaliRamulu, Kannayalal Complex, Indranagar, Gachibowli, Hyd. **SAROOR NAGAR BRANCH:** (1) 787/6266, Mrs G.